మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

గురువారం 8 ఆగస్టు 2024 పేజీలు 8

# కళ్ళ ముందు వృధాగా నీరు పోతున్న కర్షకునికి కళ్ళలో కన్నీరే...

- తెలంగాణ రాష్ట్రం వచ్చిన అందని సాగునీటి వ్యవస్థ
- డి 40చివరి ఆయకట్టు వరకు అందని చుక్క నీరు
- మూడు రిజర్వాయర్లు నిర్మించడంలో పాలించిన పాలకుల నిర్లక్ష్యం
- డి 40చివరి ఆయకట్టుకు నీరు పారిస్తానన్న కెసిఆర్ కు కుర్చీ దొరకలేదా
-రాజకీయ డ్రామలాడుతున్న పాలకులతో కన్నీరు పెట్టుకుంటున్న రైతులు





**అలంపూర్ మేజర్ న్యూస్:** కనుచూపు మేర నీరు ఉన్న కర్షకుని కళ్ళలో కన్నీరే కన్నుల ముందు నీరు వృధాగా పోతున్న సాగని సాగునీరు రెండు నదులు పొంగి ప్రవహిస్తున్న పట్టించుకోని పాలకులు కుర్చీ వేసుకుని నీరు పారిస్తానని ప్రగల్బాలు పలికిన కేసీఆర్ కు 10 సంవత్సరాలుగా కుర్చీ దొరకలేదు. ఆర్డీఎస్ ద్వారా డి 40 కి నీరు అందిస్తానని తనదైన శైలిలో హామీ ఇచ్చిన కేసీఆర్ కు కర్షకుని కన్నీరు కనిపించలేదు వృధాగా పోతున్న తుమ్మిల నీటి విడుదల లోను రాజకీయ రగడ తాలూకలో విస్తుపోయేలా చేసింది. 15.9 టీఎంసీల నీటి పాట రావడంలో పాలకుల విఫలం తెలంగాణ సాధించిన పది సంవత్సరాలుగా డి40 ఆయకట్టు చిన్న పోయింది తుమ్మెద ప్రాజెక్టు ప్రణాళికలు పూర్తి చేయడంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది తుమ్మెళ్ళ కింద మూడు రిజర్వాయర్లు మల్లమ్మ కుంట వల్లూరు రిజర్వాయర్





జూలకల్లు రిజర్వాయర్ నిర్మాణాలు పట్టించుకోని పాలకులు కర్షకులకు కావాల్సింది కర్షకులకు కావాల్సింది రైతుబంధు రైతు భరోసాలు కాదు సాగునీటి వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలి వాతావరణ పరిస్థితులలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి వ్యవసాయం అధిక వ్యయంగా మారింది. పాలకులు కర్షకులను దృష్టిలో ఉంచుకొని సాగునీటి వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా పాలకులు పయనిస్తారని ఆశిద్దాం... జోగులాంబ గద్వాల జిల్లాలోని నడిగడ్డ ప్రాంతమైన గద్వాల అలంపూర్ రెండు నియోజకవర్గాలు ఉన్నాయి నడిగడ్డ చుట్టూ రెండు నదులు కృష్ణ తుంగభద్ర నదుల నుండి నీరు సమృద్ధిగా పారుతున్నది నడిగడ్డ ప్రాంతంలో అలంపూర్ తాలూకలోని రాజోలి మండలం లో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 786 కోట్ల రూపాయలతో తుమ్మిళ్ల ప్రాజెక్టు పనులను ప్రారంభించింది అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆర్డీఎస్ దగ్గర కుర్చీ వేసుకొని డి 40 చివరి ఆయకట్టు వరకు నీటిని సమృద్ధిగా పారిస్తానని ప్రగల్బాలు పలికి నీటిని చివరి ఆయకట్టు వరకు నీరుపారించిన పాపాన లేదు. ఆర్డీఎస్ నుండి చివరి ఆయకట్టు వరకు 15.9 టీఎంసీల నీరు పారాల్సి ఉండగా అట్టి నీటి వాటను పాలించిన పాలకులు ఏ రోజు చివరి ఆయకట్టు వరకు ఆర్డీఎస్ ద్వారా నీటిని పాటించడంలో విఫలమయ్యారు. ఆర్డీఎస్ ద్వారా చివర ఐకటి వరకు 15.9 టిఎంసిల నీరు క్రిందికి రాకపోవడంతో తుంగభద్ర నది నుండి వృధాగా అట్టినీరు కిందికి వెళ్ళిపోవడం జరుగుతుంది. తుమ్మిల పథకం కింద నిర్మించాల్సిన మూడు రిజర్వాయర్లైన మల్లమ్మ కుంట వల్లూరు రిజర్వాయర్ జూలకల్లు రిజర్వాయర్లను నిర్మించడంలో రాజకీయ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని బహిర్గతంగా రైతులు చెప్పుకొస్తున్నారు. ఆర్డీఎస్ ద్వారా చివరి ఆయకట్టు వరకు 87500 ఎకరాలకు నీరు పారాల్సి ఉండగా నేటికీ ఏ రోజు ఇన్ని వేల ఎకరాలకు నీరు పారించిన పాపాన లేదు. తుంగభద్ర నది నుండి ఆర్డీఎస్ కు 15.9 టీఎంసీల నీటిని ఉపయోగించుకునే ఆలోచన పాలకులకు అధికారులకు ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ లేకపోవడం సిగ్గుచేటని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్డీఎస్ కు మరమ్మతుల పేరుతో కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పడం తప్ప నీటిని సమృద్ధిగా చివరి ఆయకట్టు వరకు పారించడంలో విఫలమవుతున్నారు. మిగతా 2లో

# ప్రతిరైతు పంట రుణాన్ని మాఫీ చేస్తాం...

- బ్యాంక్.. వ్యవసాయ అధికారులు రైతులకు
- స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.....
- పంటరుణాల గూర్చి వ్యవసాయ మంత్రికి
- మంత్రి జూపల్లి ఫోన్....



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం 2018డిసెంబర్ 12నుండి 2023డిసెంబర్ 9లోపు తీసుకున్న ప్రతి రైతు రుణాన్ని మాఫిచేసి తిరుతామణి రాష్ట్ర అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వీపనగండ్ల ఐఓబి బ్యాంక్ పరిధిలోని రైతులు రుణమాఫీ అమలులో తప్పిదాన్ని మంత్రి జూపల్లి దృష్టికి తీసుకెళ్లడంతో బుధవారం సాయంత్రం మంత్రి స్థానిక ఇండియన్ ఓవర్సిస్ బ్యాంకును సందర్శించారు. బ్యాంక్ మేనేజర్ రవీందర్ బాబును రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలుకాకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. బ్యాంక్ పరిధిలో మొత్తం 4800మంది రైతులకు 36కోట్ల 83లక్షల రూపాయల పంటరుణాలు ఇవ్వడం జరిగిందని మేనేజర్ మంత్రికి వివరించారు. లక్షలోపు మాఫీ 2972మంది రైతులు అర్హులు కాగా 1167మంది రైతులకు రుణమాఫీ డబ్బులు వేయడంలో కొంత సాంకేతిక సమస్య వల్ల మాఫీ డబ్బులు ఖాతాల్లో జామకాలేదని మంత్రి జూపల్లికి మేనేజర్ పూర్తి సమాచారంతో తెలియజేయడం జరిగింది. విషయాన్ని రీజినల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని మేనేజర్ మంత్రికి తెలిపారు. లక్ష50వేల ఋణమాఫికి 1055మంది రైతులు అర్హులు కాగా 508మంది రైతులకు రుణమాఫీ వర్తించిందని 547మంది రైతులకు సంబందించి కొంత సాంకేతిక లోపం వల్ల వారి ఖాతాల్లో డబ్బులు పడలేదని మంత్రికి మేనేజర్ తెలిపారు. 2లక్షల రుణమాఫీకి 584మంది ద్వారా వివరించారు. ప్రతీకార్యకర్త రైతుల ఇండ్లకు వెళ్లి రుణమాఫీకి సంబందించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జూపల్లి వెంట మండల పార్టీ అధ్యక్షుడు గోదాలబీరయ్య. సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి. భుజాలబాల్ రెడ్డి. సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి. కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి. మునిగొండ గోపీ. మహేష్. బాలపీర్. ఎత్తం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యా సొసైటీలకు చేపపిల్లలకు బదులు నగదు అందించాలి.

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేత...



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్య సొసైటీలకు ఉచిత చేపపిల్లలకు బదులుగా నగదును అందించాలని కోరుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మక్తల్ మత్స్య సొసైటీ అధ్యక్షుడు, జిల్లా మాజీ చీఫ్ ప్రమోటర్ కోళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోళ్ళ వెంకటేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో దాదాపు వంద కోట్లు వెచ్చించి, చేప పిల్లలను వంద శాతం సబ్సిడీపై అందించినా నాణ్యత లేకపోవడం, తగిన స్థాయిలో చేపపిల్లలు రాకపోవడం, చిన్న సైజులతో సొసైటీలు చాలా నష్టపోయాయని అన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ ప్రత్యేక చొరవ తీసుకుని, వంద కోట్ల టెండర్లు రద్దు చేసి మత్స్య సొసైటీలకు నగదు రూపంలో సబ్సిడీ అందించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి... సీఎం రేవంత్ రెడ్డి అమెరికా నుంచి రాగానే ఈ దిశగా చర్చించి, మత్స్య సొసైటీలకు లాభం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో వల్లంపల్లి లక్ష్మణ్, వాకిటి హన్మంతు, కావలి రాజేందర్, వాకిటి శ్యామ్ పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలి

- జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహణ

- కలెక్టర్ విజయేందిర బోయి






**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** మార్కెట్ ట్రెండ్ ననుసరించి చేనేత కార్మికులు వైవిధ్యమైన చేనేత వస్త్రాలు ఉత్పత్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. తొలుత చేనేత నడక నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమం లో చేనేత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని, చేనేత రంగ వస్త్రాలకు పట్టణం లలో, ఇతర దేశాలలో మంచి ఆదరణ ఉందని తెలిపారు. రాష్ట్రం లో నారాయణ పేట, గద్వాల, పోచం పల్లి నుంచి ఉత్పత్తి చేసిన వస్త్రాలు ప్రసిద్ధి గాంచిన విషయం కలెక్టర్ గుర్తు చేశారు. ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికుల కు అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. చేనేత కార్మికులు జిల్లాలో దేవరకద్ర, అమీస్తాపూర్.లో బ్లాంకెట్ లు తయారీ చేస్తారని, వాటి మార్కెటింగ్ కు రాష్ట్ర చేనేత శాఖ అధికారులతో ద్వారా మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చేనేత కార్మికులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 8 మంది సీనియర్ చేనేత కార్మికులను కలెక్టర్ శాలువా తో సత్కరించి మెమెంటో లు అంద చేశారు. చేనేత దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం లో నిలిచిన వారికి సర్టిఫికెట్ లు, మెమెంటో లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డి.అర్. ఓ రవీందర్, చేనేత, జౌళి శాఖ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల తొమ్మిదిన వాహనాల వేలం....

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల తొమ్మిదిన వాహనాల వేలం పాట నిర్వహించడం జరుగుతుందని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ నేరాలలో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర, ఆటోలు, ఫోర్ వీలర్ వాహనాలను శుక్రవారం ఉదయం 11 గంటలకు కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్ నందు వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ వెల్లడించారు, ఆసక్తి కలిగిన వారు ముందుగా నిర్ణీత రుసుము డిపాజిట్ గా చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి కోరారు.

## వయనాడు" వరద బాధితుల కోసం విరివిగా విరాళాలు ఇవ్వండి - సిపిఎం పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో షాపు యజమానులతో వయనాడు వరద బాధితుల సహాయార్థం రూ .13400 విరాళాల నిధి సేకరించడం జరిగిందని , వయనాడు వరద బాధితుల కోసం విరివిగా విరాళాలు ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా డి కురుమయ్య మాట్లాడుతూ...ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వల్ల కేరళ రాష్ట్రం వయనాడు లో కొండ చర్యలు విరిగిపడి బండరాళ్లతో కూడిన వరదలతో ఊళ్లకు ఊళ్లే ఊర్చుకుపోవడంతో సుమారు 300 మందికి పైగా మరణించడం జరిగిందన్నారు. కొన్నివేలమంది నిరాశ్రయులైయ్యారని, ప్రజలందరూ కూడా భాగస్వాములై వయనాడు బాధితుల సహాయం కోసం విరివిగా విరాళాలు సేకరించి కేరళ రాష్ట్రంలో గల వయనాడు వరద బాధితులకు పంపాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. వనపర్తి లో బుధవారం వసూలు చేసిన విరాళం డబ్బులను సిపిఎం రాష్ట్ర కమిటీ ద్వారా కేరళ వయనాడు బాధితులకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, ఎం ఉమా, సాయి లీల, రాబర్ట్, మద్దిలేటి, గోర్ల భాస్కర్, జి బాలస్వామి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ సభ్యులను సన్మానించిన మాజీ మంత్రి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ నూతన నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సదుర్ల చిన్న, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సోనాయిల గోవిందు లను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కులసంఘాలు ఐక్యతతో పనిచేసి జాతి అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణులకు కె.సి.ఆర్ ప్రభుత్వం అనేక రాయితీలు కలిగిన సంక్షేమ పథకాలు ఇచ్చిందని , తాను కూడా మీకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. - నూతన కమిటీని అభినందించి రావుల చంద్రశేఖర్ రెడ్డి : నూతనంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ కమిటీకి మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ సభ్యులందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, మాణిక్యం, చంద్రశేఖర్ నాయక్, మహేశ్వర్ రెడ్డి , నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సదుర్ల రమేష్, మనిగిల్ల సత్యం, కోకిల వెంకటేష్, సదుర్ల ఆంజనేయులు, సంపత్, సిమ్లా భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ పద్మజ



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పద్మజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సబ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ సెంటర్లో వ్యాక్సినేషన్ క్యారియర్ ఐస్ ఫాక్స్ ఏ ఈ ఎఫ్ ఐ కిట్టు ,ఓపెన్ వాల్ పాలసీ పాటిస్తున్నారా లేదా తదితర విషయాలను ఏఎన్ఎం ను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల రిజిస్టర్స్ ను వెరిఫై చేశారు. సీజనల్గా గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన ఆవశ్యకత వైద్య సిబ్బంది పైన ఉందని గుర్తు చేశారు .సిబ్బంది అందరూ తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమేష్ వైద్య సిబ్బంది ఎంపీహెచ్ఈఓ రాములు పీహెచ్ఎన్ బాలమ్మ సిబ్బంది. శారదా శకుంతల ఏఎన్ఎమ్ లు ఆశా వర్కర్లు నిర్మల లక్ష్మి ,మాధవి, సరోజ ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గురుకుంట గ్రామానికి చెందిన మధు ఆనారోగ్యంతో చికిత్స పొంది ముఖ్య మంత్రి సహయ నిధి కోసం దరఖాస్తు చేసుకోవడంతో సంబంధించిన 45000 వేల రూపాయల చెక్కు రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవిందర్ రెడ్డి చంద్రకాంత్ రెడ్డి రాజశేఖర్ లు కలిసి మధుకు 45000 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సామాన్య ప్రజలకు ఏలాంటి భారం పడకుండా అండగా ఉంటుందని అన్నారు.

# కళ్ళ ముందు వృధాగా నీరు పోతున్న కర్షకునికి కళ్ళలో కన్నీరే...

(మొదటి పేజీ తరువాయి)

- తెలంగాణ రాష్ట్రం వచ్చిన అందని సాగునీరు వ్యవస్థ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఉండే కర్షకులకు సాగునీరు అందక అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మూడు రిజర్వాయర్లను మల్లమ్మ కుంట వల్లూరు రిజర్వాయర్ జూలకల్లు నిర్మించడంలో నిర్లక్ష్యం చేసింది అప్పటి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అబ్రహం మూడు రిజర్వాయర్లను నిర్మిస్తానని ప్రగల్భాలు పలికారు కానీ నోటి మాటలతో చెప్పడం తప్ప కర్షకులకు ఆచరణలో పెట్టింది లేదు. తుమ్మిళ్ల పథకం నుండి నీరు రైతులకు సమృద్ధిగా సాగునీరు అందుతాదని అప్పటి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్రహంను ప్రజలు రైతులు అత్యధిక మెజార్టీతో గెలిపించారు కానీ రైతులకు డి 40 చివరి ఆయకట్టు కు కన్నీరే మిగిలిందని చెప్పవచ్చు. ఆర్డీఎస్ ద్వారా డి 27, 28, 30, వరకు మాత్రమే అడపాదడప నీరు వస్తుంది తప్ప డి 40 ,వరకు చుక్క నీరు రాకపోవడం పాలకుల నిర్లక్ష్యం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మా బతుకులు బాగుపడతాయి అన్న కర్షకులు చివరకు ఆర్డీఎస్ కింద నీరు పారించుకొని సమృద్ధిగా పంటలు పండిస్తామన్న కర్షకుల ఆశ నిరాశగా మారిపోయింది. అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలతో రైతులకు తుమ్మిల లిస్ట్ ద్వారా నీరుపారించి టిఆర్ఎస్ ప్రభుత్వం ఘనత చాటుకుంటామన్న అప్పటి నాయకులు మాటలు సద్ది మూటగానే నిలిచిపోయాయని చెప్పవచ్చు.

- మూడు రిజర్వాయర్లను నిర్మించడంలో నాయకుల నిర్లక్ష్యం... తుమ్మిళ్ల పథకం ద్వారా ఆర్డీఎస్ కు చివరి ఆయకట్టు వరకు నీరు పారిస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 786 కోట్లు నిధులను మంజూరు చేసి ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. ఆర్డీఎస్ ద్వారా 87,500 ఎకరాలకు నీరు ఈ పథకం ద్వారా సమృద్ధిగా వారించి చూపిస్తానని చెప్పిన కేసీఆర్ ఈ పథకం ద్వారా కేవలం అలంపూర్ నియోజకవర్గంలో డి 27 28 30 ఆయా కట్టు వరకే మీరు కొద్దిగా గొప్ప అక్కడి వరకు రావడం జరుగుతుంది. కానీ ఆర్డీఎస్ అలంపూర్ మండలం డి 40 చివరి ఆయకట్టు వరకు చుక్క నీరు రాకపోవడం అలంపూర్ కర్షకులు చేసుకున్న పాపమా అని నాయకులపై మండిపడుతున్నారు. తుమ్మిల పథకం నుండి మూడు రిజర్వాయర్లు నిర్మిస్తే సమృద్ధిగా ఈ రిజర్వాయర్ల నుండి చివరి ఆయకట్టు వరకు నీరు పారి కర్షకులకు వేసిన పంటలకు ఒక గొప్ప వరంగా భావించవచ్చని అల్లంపూర్ రైతులు తమ ఆవేదనను తెలియజేస్తున్నారు. అప్పటి ప్రభుత్వం తుమ్మిల ప్రాజెక్టును నిర్మించి చేతులు దులుపుకున్నారు తప్ప మూడు రిజర్వాయర్లను నిర్మించడంలో విఫలమైందనే చెప్పవచ్చు. - రాజకీయ డ్రామాలాడుతున్న పాలకులు కన్నీరు పెట్టుకుంటున్న కర్షకులు... ఆర్డీఎస్ చివరి ఆయకట్టు వరకు కర్షకులకు పాలకులు నీరు పారించాల్సిన బాధ్యతను మరిచిపోయారని చెప్పవచ్చు రాజకీయ నాయకులు కర్షకులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ తమ రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని కర్షకులు ప్రజలు నాయకులపై మండిపడుతున్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిర్మించి వాటి నుండి మూడు రిజర్వాయర్లను మల్లమ్మ కుంట వల్లూరు రిజర్వాయర్ జూలకల్లు రిజర్వాయర్ నిర్మించి కర్షకులకు చివరి ఆయకట్టు వరకు తూచా తప్పకుండా నీరు పారిస్తామన్న నాయకులు తమ మాయమాటలతో రైతులను ప్రజలను మభ్యపెట్టారు తప్ప మూడు రిజర్వాయర్లను నిర్మించడంలో అప్పటి టిఆర్ఎస్ నాయకులు విఫలమయ్యారు అని చెప్పవచ్చు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ గత కొన్ని రోజుల క్రితం మల్లమ్మకుంట రిజర్వాయర్ ను పరిశీలించి వాటి పనులు త్వరలోనే చేపడతామని రైతులకు హామీ ఇచ్చారు. మల్లమ్మ కుంట రిజర్వాయర్ తో పాటు వల్లూరు రిజర్వాయర్ జూలకల్లు రిజర్వాయర్ కూడా త్వరలోనే నిధులు మంజూరు చేసి వాటిని కూడా పూర్తి చేయిస్తామని రైతులకు పూర్తి భరోసా ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రైతులకు ఆర్డీఎస్ ద్వారా చివరి ఆయకట్టు డి 40 వరకు సాగునీరు పారిస్తారని ఆశిద్దాం.

## మైనార్టీ గురుకుల విద్యార్థుల అస్వస్థత

### - 40 మందికి ఫుడ్ పాయిజన్ - 9 మందిని ఆస్పత్రికి తరలింపు

### - విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్ - గురుకుల సిబ్బంది పై ఆగ్రహం





జడ్చర్ల మేజర్ న్యూస్ : జడ్చర్ల పట్టణం నాగసాల వద్ద నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. అందులో 9 మంది విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. జడ్చర్ల పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ఉదయం కిచిడి, చింతపండు చారుతో అల్పాహారాన్ని అందించారు. తిన్న తర్వాత విద్యార్థులు ఒక్కొక్కరుగా కడుపునొప్పితో బాధపడుతూ అస్వస్థతకు గురయ్యారు. మొత్తం 40 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురై పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో వారిలో 9 మంది విద్యార్థులకు పరిస్థితి ఆందోళనకరంగా మారగా వెంటనే జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే అప్రమత్తమైన యూపీహెచ్సీ సిబ్బంది పాఠశాలకు హుటాహుటిన చేరుకొని విద్యార్థులకు పాఠశాల వద్దనే ప్రాథమిక చికిత్సను అందించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి ఎం హెచ్ వో పద్మజ గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నేరుగా పరిశీలించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ ప్రాంగణంలో అపరిశుభ్ర వాతావరణం దాంతోపాటు హాస్టల్లో వడ్డిస్తున్న ఆహార పదార్థాల గూర్చి తెలుసుకొని హాస్టల్ సిబ్బంది తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్లో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణం తో పాటు హాస్టల్లో వడ్డిస్తున్న ఆహార పదార్థాలు కూడా సరిగా లేకపోవడం పట్ల సిబ్బంది తీరుపై చర్యలు తీసుకుంటామని, అల్పాహారం తీసుకోవడం వల్లే విద్యార్థులకు అస్వస్థత నెలకొందని, ప్రస్తుతం కొంతమంది విద్యార్థులకు హాస్టల్ వద్దే వైద్యుల పర్యవేక్షణలో చికిత్సను అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. మరోవైపు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థకు గురైన విద్యార్థుల కు ఆస్పత్రిలో చికిత్సను అందించడం జరుగుతుందని, ముగ్గురు విద్యార్థులకు డిహైడ్రేషన్ కావడంతో బలహీనంగా ఉండడంతో వారికి ఫ్లూయిడ్స్ అందిస్తున్నామని మిగతా విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని జిల్లా డీఎంహెచ్వో పద్మజ తెలిపారు. అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులకు భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజయ్య, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీధర్ రెడ్డి, వైద్య బృందం అధికారులు ఉన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన విషయం తెలుసుకున్న పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనగా పాఠశాల వద్దకు చేరుకొని తమ పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ జెడ్పిటిసి కొడంగల్ యాదయ్య, పలువురు టిఆర్ఎస్ నాయకులు విద్యార్థులను పరామర్శించారు హాస్టల్ నిర్వహణ తీరు సరిగా లేకపోవడం వలన నేడు విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వరద నీటితో చెరువులను నింపాలి

### - కాలినడకన వెళ్లి కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు పెద్ద ఎత్తున చెరువుల్లోకి, కాలువల్లోకి వచ్చి చేరుతుందని అధికారులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు అప్రమత్తంగా ఉండి వరద నీటితో చెరువులన్నీ నిండే విధంగా జాగ్రత్తపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. బుధవారం బుద్దారం చెరువు నుంచి పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ కు, ఖిల్లాఘణపురం మండలంలోని వివిధ గ్రామాలకు వస్తున్న వరద నీటిని పరిశీలించారు. కాలువల్లో అక్కడక్కడ కంప చెట్లు పేరుకుపోవడంతో పాటు కాలువ లెవలింగ్ సమస్య ఉన్న చోట వెంటనే మరమ్మతులు చేయించాలని వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు రమేష్ గౌడ్, వెంకటస్వామి, వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి , మాజీ సర్పంచ్‌లు సతీష్, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ దామోదర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ యాదవ్, విట్ట వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మపల్లి బాలు, చందు, చిట్యాల వెంకటయ్య, షషి తదితరులు ఉన్నారు.

## పంచాయతీ సెక్రెటరీకి ఘన వీడ్కోలు సమావేశం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా పంచాయతీ సెక్రటరీగా పనిచేసిన జీవిత ఇటీవలే బదిలీ కావడం జరిగింది. అందుకుగాను గ్రామస్తులు యువకులు పంచాయతీ సెక్రెటరీకి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నాగసానిపల్లి నాకు పుట్టిల్లు లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన పంచాయతీ కార్యదర్శి రాజు, మాజీ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ సుజాత రాజు, మాజీ వార్డ్ మెంబర్లు రామన్ గౌడ్, రాములు యాదవ్, దయాకర్, రఘుపతి, ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయుడు ప్రదీప్, కరెంట్ హెల్పర్లు రామకృష్ణ, రియాజ్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు శశికళ, ఆశ వర్కర్ భారతి, బుక్ కీపర్ వినోద, గ్రామ ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి, విలేకరులు హరీష్ గౌడ్, నరేష్ గౌడ్, కూల్ మాజీ చైర్మన్ విష్ణు, గ్రామ యువకులు, ఆనంద్,విరాట్, చరణ్, నరేష్, డాకి, గ్రామపంచాయతీ సిబ్బంది విరాట్, ఆనంద్, నాగమని పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం మూడవ రోజు పరిశుభ్రత కార్యక్రమం - ఎంపీడీవో వి కృష్ణయ్య



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం బుధవారము పెద్దపల్లి గ్రామంలో మురుగు కాలువలు, రోడ్లపై గుంతలు దగ్గర శుభ్రం చేయు పనులను పర్యవేక్షించుటకు గాను రాంలాల్ మండల అన్ ప్రత్యేక అధికారి గారితో కలిసి పెద్దపల్లి, గౌతంపల్లి, గట్టురావిపాకుల , అనంతసాగర్, బండపల్లి, దాసుపల్లి గ్రామాలను సందర్శించడం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించడం, పంచాయతీ కార్యదర్శులకు ఈ ప్రత్యేక కార్యక్రమంలో చేయవలసిన పనులను పారదర్శకంగా చేపట్టి పూర్తిచేయుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లింగయ్య, ఎంపీఓ, గ్రామాల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు, %ూచీవీం% మరియు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగినది.

## కె ఎల్ ఐ కాలువను పరిశీలించిన అధికారులు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జూపల్లి సమీపంలోని కెఎస్ఐ డి 82 పరిధిలోని 16వ నెంబర్ కాలువ నిర్మాణం పనులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్య యాదవ్, జిల్లా మైనార్టీ నాయకులు ముస్తాపముజ్జుబాయిలు గ్రామస్థులతో కలిసి మూడు రోజుల క్రితం కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డిని కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేయడంతో బుధవారం కెఎల్ ఏఈ రమేష్ కాంట్రాక్టర్ కే ఎల్ఐ డి 82 పరిధిలోని 16వ నెంబర్ కాల్వ అలైన్మెంట్ ను పరిశీలించారు. ఈసందర్భంగా ఏఈ రమేష్ మాట్లాడుతూ త్వరలోనే 16వ నెంబర్ కాల్వ నిర్మాణం పనులను పూర్తి స్థాయిలో చేపట్టి రైతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు సైదులు, అక్కి వెంకటయ్య గౌడ్, ఆక్కి శ్రీనివాసులు గౌడ్, ఆలీ, రాములు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఆరోగ్య సలహాలు పాటించాలి. - డాక్టర్ రాజశేఖర్



**వీపనగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి దినచర్యల్లో భాగంగా చేతులు శుభ్ర పరచుకోవడాన్ని అలవార్చుకోవాలి అని డాక్టర్ రాజశేఖర్ సూచించారు. బుధవారం వీపనగండ్ల కెజిబివీ పాఠశాల విద్యార్థినిలకు. వంట సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలని తరచు నిల్వ ప్రదేశాల దగ్గర బ్లీచింగ్ పౌడర్. వాటర్ బాల్స్ వినియోగించి పరిసరాలను పరిశు భ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఫుడ్ ఫాయిజాన్ కాకుండా వంట మనుషులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ అరుణ. ఏఎన్ఎం భారతి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల, హైస్కూల్ ను పరిశీలించిన వర్కింగ్ ప్రెసిడెంట్





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి రాజు పరిశీలించడం జరిగింది. కాలేజీలో మరియు హైస్కూల్లో ఉన్నటువంటి పలు సమస్యలను గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవడం జరిగింది. కాలేజీ మరియు హై స్కూల్ ఆవరణలో ఎలాంటి చెత్తను, మద్యం తాగి సీసాలను పగలగొడుతున్నారని ఈ విషయం పై పోలీస్ లు తగిన చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా పోలీస్లకి తెలియజేశారు. అదేవిధంగా హై స్కూల్ వంటగదిని మార్చాలని, ఇంకుడు గుంతలు, నీళ్ల సంపు గుంత లాంటి కొన్ని సమస్యలను వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## దివ్యాంగ విద్యార్థులు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి - ఎంఈఓ చంద్రుడు నాయక్

**తెలకపల్లి మేజ న్యూస్ :** తెలకపల్లి మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ బాల బాలికలు ఈ నెల 12 సోమవారం రోజున సమగ్ర శిక్ష %ఏ% జిల్లా విద్యాశాఖ మరియు భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా మండల విద్యాధికారి కార్యాలయం నాగర్ కర్నూల్ నందు నిర్వహించే ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ బుధవారం తెలిపారు. దీనికి 0 నుండి 18 సంవత్సరాలు వయసు గల శారీరక వైకల్యం, అంధత్వము, వినికిడి లోపం, మానసిక వైకల్యం, మస్తిష్క పక్షవాతం గల దివ్యంగ విద్యార్థులు మాత్రమే అర్హులని అన్నారు. ఈ శిబిరానికి హాజరయ్యే దివ్యంగ విద్యార్థులు సదరం సర్టిఫికెట్, యు డి ఐ డి కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ దృపత్రము లేదా రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలు మరియు రెండు ఫోటోలను వెంట తీసుకొని రావాలని సూచించారు. ఈ శిబిరంలో ఉపకరణాలు అవసరమైన దివ్యాంగులను పరీక్షించి వారికి అవసరమైన ఉపకరణాలను ఎంపిక చేసి వాటిని త్వరలో ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఇతర పూర్తి వివరాలకు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ కడుకుంట్ల రాజవర్ధన్ రెడ్డి (9951432712) మరియు నాగిళ్ళ బాల్ నరసింహా (9912219075) లను సంప్రదించాలని వారు తెలిపారు.

# దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో దోమలు వ్యాప్తి కాకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని బాలానగర్ కుమ్మరికుంట లో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి గంబుజియా చేపలను వదిలారు. దోమల లార్వ ను ఆహారంగా తీసుకునే గంభుజియ చేపల్ని నిలువ మురుగు నీటిలో వదలాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వార్డులలో డ్రైన్ లు శు భ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గొపాల్పేట మండల కూడలి రోడ్డు పక్కన కలెక్టర్ మొక్కలు నాటారు. రోడ్డుకి ఇరువైపులా ఒకే రకమైన పెద్ద మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించే బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రేవల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ చెన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. 11.5 లక్షల వ్యయంతో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల మౌలిక వసతులు ఏర్పాట్లను పరిశీలించారు. పాఠశాలలో తాగునీరు కు ప్లాస్టిక్ నల్లాలు బిగించటం అవి అప్పటికే కొన్ని పాడైపోవడం గమనించిన కలక్టర్ వెంటనే స్టీల్ నల్లాల పెట్టించాలని ఆదేశించారు. ప్రతి తరగతి గదిలో 4 ట్యూబ్ లైట్లు, 2 ఫ్యాన్ లు పాటించాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ ఒక చిన్న గణిత లెక్కను ఇచ్చి పరిష్కరించమని విద్యార్థులను సూచించారు. ఇచ్చిన చిన్న లెక్కను పరిష్కరించనందున కలక్టర్ ఎంఈవో పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పై సరైన పర్యవేక్షణ చేయాలని, అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**- రేవల్లి మండలం కస్తూరిబా పాఠశాలను సందర్శించిన కలెక్టర్**



కస్తూర్బా పాఠశాలను సందర్శించిన కలక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా పాఠశాలకు వెళ్లే దారికి సి. సి రోడ్డు, భవనం ముందు గ్రౌండ్ లేవలింగ్, స్ట్రీట్ లైట్లు, డ్రైన్ వాటర్ బయటికి వెళ్ళడానికి కాలువ, లైట్లు, సి.సి కెమెరాల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ డి. ఈ శ్రీనివాస్ ను ఆదేశించారు. వంట గది, డైనింగ్ హాల్ ను పరిశీలించారు.

**- ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలక్టర్**

కస్తూర్బా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గణితం లెక్కను విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా, జీవితాంతం గుర్తిండిపోయే విధంగా బోధించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకున్న కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదవాలని సూచించారు. అనంతరం రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. రిజిస్టర్ లు పరిశీలించి గదులు, పరిసరాలు పరిశీలించారు. పనికిరాని చెత్త, పరిసరాలు శుభ్రం చేయించాలని పంచాయతీ సెక్రటరీనీ ఆదేశించారు. డాక్టర్లతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక శాసన సభ్యులు తో పాటు మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, వనపర్తి ప్రత్యేక అధికారి యాదయ్య, వైద్య అధికారి డా . సాయినాథ్ రెడ్డి, రేవల్లి తహసిల్దార్ కే. లక్ష్మి దేవి, ఎం ఈ ఓ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీరాజ్ శ్రీనివాసులు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహించాలి

**- రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరశరత**

**- స్వచ్ఛదనం...పచ్చదనంలో పాల్గొన్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో గిరిజనులతో కలిసి ప్రత్యేకంగా మాట్లాడిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహించి పూర్తి స్థాయిలో విజయవంతమయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. బుధవారం స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ప్రత్యేక అధికారిగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్, జిల్లా కలెక్టర్ అమ్రామాద్ మండలంలోని మాచారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్కు జిల్లా కలెక్టర్ సంతోష్ , జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడీలు పూలమొక్కను అందచేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్రామాద్?లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ శరత్, మహిళలు అధికారులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి శరత్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఎంతో బాధ్యతాయుతంగా చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారుల నుంచి పట్టణ, గ్రామస్థాయి అధికారులు ప్రజలకు తెలియజేయడంతో పాటు వారితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా అప్పుడే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని ఆయన అధికారులకు తెలిపారు. అనంతరం గ్రామంలోని కమ్యూనిటీ భవనం వద్ద న నిర్మించిన ఇంకుడు గుంతను పరిశీలించి నీరు ఇంకు గుంతలోకి వచ్చేలా చేయడం పట్ల అక్కడ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇళ్ళల్లో, పాఠశాలలు, కార్యాలయాల వద్ద తప్పకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని ముఖ్య కార్యదర్శి కోరారు. ప్రభుత్వం ద్వారా రైతులకు రుణమాఫీ, రైతుబంధుతో పాటు ఆయా పథకాలు, వారికి అందుతున్న తీరును, అందుకు సంబంధించిన వివరాలను గ్రామస్తులను అడిగితెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఆధార్, రేషన్? కార్డులు లేని వారు ఎంత మంది ఉన్నారనే విషయాలను తెలుసుకొని... ఇప్పటికీ రేషన్? కార్డులు లేని వారు వారి వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా డి టి డబ్ల్యూ ఓ కు సూచించారు. ఈ సందర్భంగా తమకు ఐటీడీఏ కింద బోర్లు వేయించాల్సిందిగా కొందరు రైతులు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్? శరత్? దృష్టికి తీసుకురాగా... అందుకు సంబంధించిన పూర్తి వివరాలు పరిశీలించి బోర్లు వేయిస్తామని రైతులకు తెలిపారు. అలాగే మరికొందరు కొత్తగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని విన్నవించుకోగా అందుకు స్పందించిన డాక్టర్? శరత్? ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న నర్సరీని పరిశీలించిన అధికారులు గ్రామస్తులకు అవసరమైన మొక్కలను నర్సరీలో పెంచాలని... ప్రస్తుతం అవి అందుబాటులో లేనట్లయితే వేరే చోట నుంచి తెప్పించి గ్రామస్తులకు అందచేసి వారితో మొక్కలను నాటించి వాటిని పెరిగి పెద్దవిగా అయ్యేలా చూడాల్సిందిగా సూచించారు. దీంతో పాటు గ్రామంలో డంపింగ్? యార్డును పరిశీలించి తడి, పొడి చెత్తను వేరువేరుగా వేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్? శరత్? సూచించారు. అనంతరం అధికారులు గ్రామంలోని సీతారామాజంజనేయుల స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పనులు, కార్యక్రమాల పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దేవ సహాయం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి చిన్న ఓబులేష్ జిల్లా పంచాయతీరాజ్? శాఖ అధికారి కృష్ణ, గ్రామీణాభివృద్ధి అటవీ అధికారులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**







**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నేత కార్మికులతో కలిసి చేనేత దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో చేనేతరంగాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సోమవారం అధికారులు చేనేత వస్త్రాలను ధరించే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో ఉత్పత్తి చేసిన చేనేత చీరలను కలెక్టరేట్లో ప్రదర్శనకు ఉంచే విధంగా సూచిస్తామని తెలిపారు. చేనేత కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అన్ని పారిశ్రామిక సంఘం వెల్టూరు కు రూ. 20,04,410 ల పావుల వడ్డీ సబ్సిడీ చెక్కును అందజేశారు. అనంతరం చేనేత దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన కొత్తకోట విద్యార్థులకు, చేనేత కార్మికులకు ప్రశంసా పత్రాలు, మెమెంటొ లతో సత్కరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పి.డి.డి.ఆర్డీవో ఉమాదేవి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, అడిషనల్ డి.ఆర్.డి. ఓ సెర్ప్ భీమయ్య, చేనేత కార్మికులు, గెలుపొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో అడిషనల్ కలెక్టర్..



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఐఏఎస్ బుధవారం పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ సొంటె రాజయ్య, 9వార్డ్ కౌన్సిలర్ చైతన్య చౌహన్ తో కలిసి స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీలో తిరుగుతూ డ్రైనేజీ పరిశుభ్రతను, గుంతల రోడ్లను పరిశీలించారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వచ్చే అవకాశాలు ఉన్నాయని, ప్రజలను అప్రమత్తం చేయాలని మున్సిపల్ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ జగన్, అంగన్వాడీ టీచర్ వాణి, ఆర్ పి రాధిక, కాలనీవాసులు మహమ్మద్ భారీ, ముక్తార్, శేఖర్, మాధవ్, నాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున ప్రయాణం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** చదువుకోవాలన్న లక్ష్యంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను మిడ్జిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పంపిస్తున్నారు. మండలంలోని వేముల, మసిగుండ్లపల్లి, వాడియాల్ కంచనపల్లి ,సింగం దొడ్డి, దోనూర్ గ్రామాల నుండి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఆటో పరిమితిని మించి విద్యార్థులను ఎక్కించుకోవడం వలన ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని విద్యార్థులు తమ గమ్యానికి చేరుకుంటున్నారు. పాఠశాల సమయాలలో బస్సు వేళలు ఉండేలా ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకోవాలని విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే గాని ప్రభుత్వం హడావిడి చేసి చేతులు దులుపుకుంటుంది. ప్రమాదాలు జరగకుండా అధికారులు శాశ్వత పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతున్నాము.

## అధికారులు ప్రజాప్రతినిధులు రోడ్డు వెడల్పు గురించి పట్టించుకోవాలి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ప్రధాన రహదారి మరియు లింగాల్ రోడ్డు వెడల్పు చేయాలని పలువురు వాహనదారులు పట్టణ ప్రజలు కోరుతున్నారు. రోజురోజుకు పట్టణంలో రద్దీ పెరుగుతున్నాయి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు చేయడం ఎంత అవసరమని ట్రాఫిక్ జామ్ అవడం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాహనదారులు ప్రజలు తమ అభిప్రాయాన్ని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లింగాల రోడ్డులోని వ్యాపార సముదాల ముందు వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని వాటితో రెండు వైపులా వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. రోడ్డు వెడల్పు చేసి మధ్యలో డివైడర్ ఏర్పాటు చేస్తే వాహనదారులకు సులువుగా ఉంటుందని వాహనదారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని సంబంధిత ఎమ్మెల్యే గారు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి.

### ఎస్ఎఫ్ఐ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్షిప్ లో వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్న మాట ప్రకారం పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని వారు అన్నారు. పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల గాక ప్రైవేట్ యాజమాన్యం విద్యార్థులతో ఫీజు వసూలు చేసి వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని, కావున వెంటనే ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని పెండింగ్ స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, చెప్పేసి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐగా మేము డిమాండ్ చేశారు. లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ లో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పేద విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ నాయకులు హరి, చందు, మల్లి, గణేష్, హరిప్రసాద్, శివకుమార్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనంతోనే మానవలి మనుగడ

### - గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**చారకొండ మేజర్ న్యూస్ :** పచ్చదనంతోనే మానవలి మనుగడ అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామాల్లో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ లతో కలిసి బుధవారం మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామాలను స్వచ్ఛతనం పచ్చదనంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఐదు రోజులపాటు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మొక్కలు నాటి సంరక్షించడంతో భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామాల్లో విరివిరిగామొక్కలు నాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. మొక్కలు నాటకపోవడం ఉన్న మొక్కలను నరికేయడంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది అని అన్నారు. మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో పరిసరాలు కూడా అంతే శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంవల్ల దోమలతో విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. స్వచ్ఛతనం పచ్చదనం కేవలం ఐదు రోజుల కార్యక్రమం కాదని ఇది నిరంతరంగా ప్రజలు కొనసాగించాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో గ్రామాలను అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి దేశంలోనే చరిత్రలో నిలిచే విధంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాలకు మద్దతు ధర కల్పిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ , ఎంపీ ఓ వెంకటేష్ ,డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరామ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి భీముడు నాయక్, మాజీ ఎంపీటీసీలు గ్యార లక్ష్మణ్, నరసింహారెడ్డి,రజిత బాల్ సింగ్, సింగిల్ విండో డైరెక్టర్ జగన్ మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు ఎరుకల గణేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గుండె శివ గౌడ్, నారాయన్ సందీప్ రెడ్డి, కేశమొని శంకర్ గౌడ్, కందికంటి సీనయ్య గౌడ్, గజ్జ కొండలయ్య గౌడ్, గోరేటి శివ, లక్ష్మయ్య గౌడ్, సత్తార్, శంకర్, మల్లేష్, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో మండల్ డే



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బీసీ సేన ఆధ్వర్యంలో జడ్చర్లలో బుధవారం మండల్ డే ను నిర్వహించారు. జడ్చర్ల పట్టణం లోని పూలే, అంబేద్కర్ చౌరస్తా లో బీపీ మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడుతు..మండల్ కమిషన్ నివేదించిన 40సిఫారసులలో ఒక నివేదికను ఆగష్టు 7న 1990లో అప్పటి వి పి సింగ్ ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టి కేంద్రప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 27శాతం రిజర్వేషన్ లు అమలు చేశారని గుర్తు చేశారు. భారత దేశంలో బీసీలను గుర్తించిన మహత్తరమైన రోజని.. వివరంగా చెప్పాలంటే ఈ దేశంలో వెనుకబడిన కులాల ప్రజలు బీసీలుగా పుట్టినరోజు అని అన్నారు. కాంగ్రెస్, బిజెపి, సిపిఐ,సిపిఎం పార్టీలు బిల్లును వ్యతిరేకించి బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్నాయన్నారు. బీసీ మేధావులు, ఉద్యమకారులు,విద్యావంతుల పోరాటం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లను అమలుపరచాలని సుప్రీంకోర్టు 1993లో సూచించినప్పటి నుంచి రిజర్వేషన్లు అమలవుతున్నా నేటికి పది శాతం కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న అగ్రకుల రాజకీయ పార్టీల జెండాలు వేరైనా బీసీలను సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా అణచి వేయడంలో అందరి ఎజెండా ఒకటేనని.. ఆయా పార్టీల జెండాలను వదిలేసి బీపీ మండల్ నివేదికలోని మిగతా 39 సిఫారసులు అమలుకై మరో స్వతంత్ర పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు. విద్యా,ఉద్యోగ, ఆర్థిక,రాజకీయ, ఉపాధి, పారిశ్రామిక రంగాలలోతో పాటు ప్రైవేటు రంగంలో కూడా జనాభా దామాషా నిష్పత్తిన సమాన వాటా దక్కాలంటే బీపీ మండల్ సూచించిన సిఫారసుల అమలే లక్ష్యం గా ఉద్యమించాలని బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్లని శేఖర్ యాదవ్, బొల్లెమోని నిరంజన్,గౌడుగు నరసింహులు, లింగంపేట్ శేఖర్,సురభి విజయ్ కుమార్,గోనెలరాధాకృష్ణ శివశంకర్,రాములు,సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### - పశువులు రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పశువర్ధక శాఖ జిల్లా అధికారి జివి రమేష్ అధికారులను హెచ్చరించారు ఆకస్మిక పర్యటనలో భాగంగా బుధవారం మండల పరిధిలోని లట్టుపల్లి మంగనూరు పాలెం సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాలకు చిగురిస్తున్న గడ్డి మొలకల కు పశువులు ,గొర్రెలు మేకలు రోగాల బారిన పడకుండా రైతులకు, గొర్రెల పెంపకం దారులకు అవగాహన కల్పించాలని సూచించారు సిబ్బంది సమయ పాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, మంగనూరు పరిది లోని అన్ని గొర్రెలకు నీలి నాలుక టీకాలు వేయించాలి, రైతులు పసుగ్రాసాలను సాగు చేయాలని జిల్లాలో పశు సంపద పెంపొందించాలని తెలిపారు. ఆయన వెంట పాలెం డా,పవన్ కుమార్, వి. ఏ. లు పి.శ్రావణి, జ్యోతి, అజీమ్, ఓ ఎస్.లు అన్వర్, ఖాదర్, గోపాల్ మిత్ర వెంకట్ స్వామి

## తల్లిపాలతోనే పిల్లలకు రోగ నిరోధక శక్తి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తల్లిపాలతోనే పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, తప్పనిసరిగా పిల్లలకు తల్లుపాలు త్రాగించాలని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం తెలిపారు. బుధవారం కల్వకుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బాలింత తల్లులకు, గర్భిణీలకు తల్లిపాల ఆవశ్యకత, తల్లిపాలు ఇవ్వడం వలన పిల్లలకు, తల్లులకు కలిగే లాభాల గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగింది. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పట్టిన పిల్లల్లో మెదడు చాలా చురుకుగా పనిచేస్తుందన్నారు, ఉబకాయం లాంటివి లేకుండా, విరోచనాలు, నిమోనియా లాంటివి రాకుండా తోడ్పడుతుందని తెలిపారు. పాలిచ్చే తల్లులకు రొమ్ము, గర్భసంచి, ఒవేరియన్ క్యాన్సర్ లాంటివి రాకుండా ఉంటాయన్నారు, కాన్పుకి కాన్పుకి మధ్య అంతరం వుండేలా, కాన్పుకు ముందు ఉండే శరీర ఆకృతిని పొందేలా దోహదపడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రాములు, యశోద, అన్నపూర్ణ, వసంత, సుష్మ, పాండురంగ, షకీల్, ఉదయ్, విష్ణు ,విజయకుమార్, స్వప్న, నర్సింగ్ సూపర్డెంట్ ప్రభావతి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్క డ్రైవర్ పాటించాలి



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్క డ్రైవర్ పాటించాలని అలంపూర్ సీఐ రవిబాబు అన్నారు. బుధవారం రోజు అలంపూర్ పోలీస్ స్టేషన్లో ఆటో యూనియన్ డ్రైవర్లకు ఏర్పాటు చేసిన డ్రైవింగ్ నిబంధనల అవగాహన సమావేశంలో సిఐ మాట్లాడుతూ ,అలంపూర్ మండల పరిధిలోని డ్రైవింగ్ చేసే ద్విచక్రం, ఆటోలు, ప్రైవేట్ బస్సులు ,ఇతర వాహనాలు నడిపే ప్రతి ఒక్క డ్రైవర్ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించి తమ ప్రాణాలను కాపాడుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా డ్రైవర్లు జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని డ్రైవర్లకు సిఐ సూచించారు. అలాగే కొత్త ట్రాఫిక్ నిబంధనలు కూడా అమల్లోకి రావడం జరిగిందని నూతన ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్క డ్రైవర్ తప్పనిసరిగా పాటించాలని డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆంజనేయులు ,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వార్డులలో అధికారుల పరిశుభ్రత



**అలంపూర్ మేజర్ న్యూస్:** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు మూడవ రోజు అలంపూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి చైర్పర్సన్ మనోరమలు భార్యావార్డులలో వార్డు అధికారుల సిబ్బందితో పరిశుభ్రత ను పాటించారు. 10 వార్డులలో ఉన్న చెత్తచెదారంను ఆయా వార్డు అధికారులు మునిసిపల్ సిబ్బందితో తొలగించారు. కొన్ని వార్డులలో మట్టి రోడ్డుపై వర్షం పడి బురదమయంగా మారడంతో జెసిబి సహాయంతో ఉన్న బురదను తొలగించి ప్రజలు నడవడానికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా బురద మట్టిని తొలగింపజేశారు. అలాగే 10 వార్డులలోని ఉన్న మిషన్ భగీరథ నీటి ట్యాంకులకు జాలలను ఏర్పాటు చేయించారు. వార్డులలో ఉన్న అండర్ డ్రైనేజీ పైప్లైన్ల లో పేరుకుపోయిన చెత్త చెదారంను మున్సిపల్ సిబ్బంది చేత తొలగింపజేశారు. కొన్ని కాలనీలలో ప్రధాన రోడ్ల పైన గుంతల మయంగా ఏర్పడడంతో చిన్న కంకర చిప్స్ తో గుంతలను పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - షి టీమ్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు షి టీమ్ పోలీసులు తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టి సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా చెన్నయ్య తెలిపారు. బుధవారం రోజు జాజాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షి టీమ్ పోలీసులకు సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా చెన్నయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

### - జిల్లా బీఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భారతదేశంలో అత్యధిక ఆస్తులు కలిగిన సంస్థల్లో వక్ఫ్ బోర్డు మూడో స్థానంలో ఉందని, సంస్కరణల పేరిట సవరణలు చేస్తూ వక్ఫ్ బోర్డు హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని జిల్లా బీఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కువ ఆస్తులు ఉన్న సంస్థ అని, లక్షల ఆస్తులు లక్షల కోట్ల సంపద ఉన్నందువల్ల కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డుపై కన్నేసిందని ఆయన అన్నారు. వక్ఫ్ బోర్డును నిర్వీర్యం చేస్తే రాజ్యాంగం మనకు కల్పించిన మత స్వేచ్ఛ హక్కును ఉల్లంఘించడమే అవుతుందని, కేంద్ర క్యాబినెట్ బేటిలో 44 సవరణలతో ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## భూంపురం ఉన్నత పాఠశాలకు డ్రమ్స్ బహుమానం



**ఐజ, మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల – భూంపురం నందు భూంపురం గ్రామ వాస్తవ్యులు కె. రమేష్ పాఠశాల కు ఆరు వేల ఎనిమిదివందల రూపాయల విలువ గల డ్రమ్స్ సామాగ్రిని అందించి తమ ధాతృత్వాన్ని చాటుకున్నారు.. ధాత రమేష్.ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారు దుశ్శాలువ మరియు పూలమాలతో విద్యార్థుల కరతాళ ధ్వనుల మధ్య ఘనంగా సన్మానించడం జరిగింది. ధాత రమేష్ విద్యాత్రులకు పాఠశాల ప్రార్థన, ర్యాలీ, డ్రిల్ క్రమశిక్షణ పరమైన విషయం ఈ డ్రమ్స్ ఉపయోగించాలని పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వకుళ మాలిక , పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు భీమేష్ రెడ్డి రఫీ శ్రీమతి శ్రీ ఉమాదేవి రాజగోపాల్ రెడ్డి భాస్కర్ వితరణ దాత మిత్రుడు తిరుమలేష్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అయిజ పట్టణం లో ఘనంగా జరుపుకుంన్న జాతీయ చేనేత కార్మికులు దినోత్సవం.





**ఐజ.మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా అయిజ పట్టణం లో ని చేనేత కార్మికులు జాతీయ చేనేత దినోత్సవన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ నీలకంటేశ్వరా స్వామి గుడి దగ్గరి నుండి ర్యాలీ నిర్వహించి మహాత్మా గాంధీ విగ్రహానికి మాల వేసి అక్కడి నుండి పాత బస్టాండ్ మీదుగా వెళ్లి అంబేద్కర్ విగ్రహనికి మాల వేసి చేనేత వస్త్రాలను ధరించాలి చేనేత కార్మికులను ఆదుకోవాలనే నినాదం తో కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు సిల్క్ సబ్సిడీ,త్రిఫ్ట్ పథకం, చేనేత చేయుత జియో ట్యాక్ ద్వారా నెలకు 3000 చొప్పున,పథకాలు చేనేతలకు నేరుగా అకౌంట్లో వేసేవారు, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చాక పై ఉన్న పథకాలు నిలిపివేయడం జరిగిందని. ఈ పథకాలు గురించి పై అధికారుల తరుపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పై ఉన్న పథకాలను కొనసాగించి చేనేతలను ఆదుకోవాలని అయిజ తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో బస్వరాజు, జగన్నాథ్, రాణా, చిన్న వెంకటేష్, తులసిరామ్, జంబయ్య, శంకర్, తిమ్మప్ప, శేఖర్ తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### - బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కాపు మాధవరెడ్డి అధ్యక్షతన హర్ ఘర్ తీరంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ.... జాతీయ పార్టీ సూచన మేరకు ఆగస్టు 10,11వ తేదీలలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమం , అమరవీరుల స్మారక చిహ్నాల వద్ద పుష్పాంజలి ఘటించాలని , 11,13వ తేదీలలో ప్రతి మండలం, మున్సిపాలిటీలలో అసెంబ్లీ స్థాయి తిరంగా యాత్ర యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వాహణ, ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీ, 13 నుండి 15 వరకు ప్రతి కార్యకర్త ప్రతి ఇల్లు భవనం సందర్శన, అత్యధిక సంఖ్యలో పిల్లలు పాల్గొని జాతీయ సమైక్య భావన పెంపొందించేలా ఆగస్టు 13న తిరంగా ఉత్సవం ప్రతి జిల్లా కేంద్రంలో ప్రముఖ ప్రదేశంలో ప్రముఖులను ఒకచోట చేర్చి సామూహికంగా జాతీయ గీతాలాపన, ఆగస్టు 14న విభజన గాయాల స్మారక దినం సందర్భంగా జిల్లా కేంద్రంలో హాల్ మీటింగ్ నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యాయాన్ని స్మరించుకోవాలని ఆయన తెలిపారు. ఆగస్టు 15న ప్రతి మండలంలో ప్రతి బూతులో జరిగే జెండా వందన కార్యక్రమంలో ప్రతి బిజెపి కార్యకర్త తప్పక పాల్గొనాలని, ఆజాదిక అమృత మహోత్సవాలు జరుగుతున్న శుభ సందర్భంగా ప్రతి బూత్ స్థాయి కార్యకర్త పాల్గొని హర్ ఘర్ తీరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బీ శ్రీశైలం, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ , ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి , కోశాధికారి బాసెట్టి శ్రీను, యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, రాసమోని సాయిరాం , అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు , జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ముప్పూరి చెన్నయ్య , మోర్చాల అధ్యక్షులు దాబా శ్రీనివాస్ రెడ్డి , రవి నాయక్ , గంధం ప్రవీణ్ కుమార్ , రాజశేఖర్ గౌడ్ ,ఎండి ఖలీల్, మండలాల అధ్యక్షులు రాము, సంద వెంకటేష్ , విష్ణువర్ధన్, నారాయణ , ఆంజనేయులు , తిరుపతి రెడ్డి , విజయసాగర్, ఎద్దుల రాజు, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వేతన చట్టాన్ని సవరించాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేపల్లె దేవదాస్



**అలంపూర్ మేజర్ న్యూస్:** ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతన చట్టాన్ని సవరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు ప్రధాన కార్యదర్శి రాజు కోరారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుందిమల్ల బుక్కపురం కోనేరు గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అందరి జీవిత పద్యాలు పెరుగుతాయి కానీ వ్యవసాయ కార్మికుడి యొక్క జీతభత్యాలు మాత్రం పెరగడం లేదని విమర్శించారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని వీటిని కొన్ని తినలేని పరిస్థితుల్లో పేదలు జీవిస్తున్నారని అర్ధాకలితో అలమటిస్తున్నారని అన్నారు వ్యవసాయ కార్మికుల రోజు వేతనం పెరగటం లేదని ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని రోజుకు 600 కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు గుందిమల్ల బుక్కపురం కోనేరు గ్రామాలలో ఉపాధి హామీ పని చేసిన కూలీలకు నాలుగు వారాల డబ్బులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని లేనియెడల ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీ కూలీలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అంటు రోగాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు అధికారులు తీసుకోవాలని గ్రామాలలో ఏండ్ల నుండి ఆపరస్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని రోడ్లు లేక చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులకు వినతి పత్రం అందించిన అఖిల పక్ష కమిటి





**ఐజ,మేజర్ న్యూస్ :** బుధవారం ఐజ అఖిల పక్ష కమిటీ జిల్లా కేంద్రానికి చేరుకొని జిల్లా జాయింట్ కలెక్టర్ కి, ఆర్ అండ్ బి అధికారి, జిల్లా సాగునీటి అధికారులను కలిసి అనేక వినతి పత్రాలు సమర్పించింది. జిల్లా కలెక్టర్ ని కలిసి బింగి దొడ్డి చెరువుని వెంటనే నింపి సాగునీరు అందించాలని జాయింట్ కలెక్టర్ వినతి పత్రం సమర్పించింది. అయిజ మండల కేంద్రంలో హాస్టల్ లేవని ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ లను పెంచాలని కోరారు. పెండింగ్లో ఉన్న పులికల్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ఐజలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, అయిజను రెవిన్యూ డివిజన్ గా మార్చాలని వారు కలెక్టర్ సమర్పించిన వినతి పత్రంలో కోరారు కలెక్టర్ తో పాటు జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్ అండ్ బి శాఖ అధికారిని కలిసి పులికల్లు రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని వినతిపత్రం సమర్పించారు బింగు దొడ్డి చెరువు ఎకలాస్పురం చెరువు సీసన్ చెరువు లను నింపాలని ఎస్సీ కి ఈ కి ఇంజనీర్లకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు చాకలి ఆంజనేయులు, దండోరా ఆంజనేయులు, రామచంద్ర రెడ్డి, బలిగేర శివారెడ్డి నాగర్ దొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య, ఠాగూర్ కృష్ణ, సతీష్, ఆత్మార్ రహమాన్ మొరుగు వీరేష్, నంద్యాల శీను, దానయ్య, నాగన్న, వినోద్, బుడగ జంగం అశ్వ మారెప్ప, బుడగ జంగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై పోలీసుల దాడికి నిరసనగా విధులు బహిష్కరణ

### - న్యాయవాది మదిపెద్ది సురేష్ కుమార్



**అలంపూర్ మేజర్ న్యూస్:** జనగామలో న్యాయవాదులపై పోలీసుల దాడికి నిరసనగా పోలీసుల చర్యలను ఖండిస్తూ నేడు అనగా 7/8/2024 అలంపూర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మలిపెద్ది సురేష్ కుమార్ అన్నారు. బుధవారం అలంపూర్ బార్ అసోసియేషన్ నిర్వయించిన అత్యవసర సమావేశంలో న్యాయవాదులు కోర్టు విధుల బహిష్కరణకు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల పట్ల పోలీసుల వైఖరి మార్చుకోవాలని, పోలీసులు, న్యాయవాదులు ,కోర్ట్ అందరం కలిసి బాధితులకు న్యాయం కొరకు కృషిచేయాలని ఆయన కోరారు. అనంతరం తీర్మానం కాపీని న్యాయవాదులందరూ కలిసి స్థానిక న్యాయమూర్తి కమలాపురం కవిత కు అందశేశారు. బుధవారం విధులకు హాజరు కారాదని నిర్ణయించినట్లు అలంపూర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యాకోబు, కోశాధికారి గువ్వల నేషనల్ శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు తిమ్మారెడ్డి, సభ్యులు నాగరాజు యాదవ్, శ్రీధర్ రెడ్డి , మధు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా జీ.నరేందర్ ఎంపిక



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దూరు గ్రామానికి చెందిన నరేందర్ శుక్రవారము టీ.జీ .పి. ఎస్సి. విడుదల చేసిన ఫలితాలలో మిషన్ భగీరథ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఈఈ గా ఎంపిక కావడం ఒక గొప్ప విజయంగా నిలిచింది. నరేందర్ ఎంతో కష్టపడి సాధించిన ఈ విజయం స్ఫూర్తిదాయకమైనది. తండ్రి రాచాల గోల్ల వెంకటన్న తల్లి గోల్ల గోపమ్మ ఆనందం వ్యక్త%శీ% చేసారు. నరేందర్ 10వ తరగతి వరకు చింతకుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించారు. ఆ తర్వాత బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నుండి బాచిలర్ ఆఫ్ టెక్నాలజీ. బీటెక్. పూర్తి చేసి, ఎన్ఐటీకే సురత్కల్ నుండి మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ .ఎంటెక్, పూర్తి చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏ ఈ ఈ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 709వ ర్యాంక్ సాధించడంతో మిషన్ భగీరథ శాఖలో తన ఎంపిక జరిగిందని. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దళిత క్రిస్టియన్ అధ్యక్షులు. మాజీ కోఆప్షన్ సభ్యులు. పౌలు. మద్దూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు బాలవర్ధన్ దామోదర్ లు నరేందర్ మిషన్ భగీరథ శాఖ అసిస్టెంట్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. ఏ ఈ ఈ గా ఎంపిక కావడం ఆయన కుటుంబానికి, గ్రామానికి, అందరికి గర్వ కారణమన్నారు.

## పెండింగ్ డిఏలను ప్రకటించాలి. - టీఎస్ యుటిఎఫ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన 5 పెండింగ్ డీఏలు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని టి ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవి ప్రసాద్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు గోపాల్పేట మండలంలో లోని పాఠశాలల్లో బుధవారం నాడు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో గంట కొట్టే వారు పాఠశాలలో లేరని పారిశుద్ధ కార్మికులు లేరని వెంటనే ప్రభుత్వం నియమించాలని డిమాండ్ చేశారు బుద్ధారం గోపాలపేట తాడిపర్తి కొలికే పహాడ్ పాఠశాల ను సందర్శించి నమోదు కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో గంగన్న సూరయ్య గోపాల్ జి కృష్ణ సుభాష్ చంద్రబోస్ ఎం కృష్ణ నారాయణ నాయకులు కార్యకర్తలు సభ్యులు పాల్గొన్నారు.

### కాలువలకు నీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనపురం మండలం కొత్తపల్లి గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం మోటర్లు శిథిలావస్థకు చేరడంతో, గత రెండేళ్లుగా కాలువలకు నీటిని విడుదల చేయలేదు, గత మూడు నెలల కింద కురుమూర్తి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి మోటార్లను బాగు చేయించడంతో బుధవారం కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం నుండి రైతులు, స్థానిక నాయకులతో కలిసి మోటార్లు ఆన్ చేసి దుప్పల్లి, కొత్తపల్లి, అమ్మాపూర్, కురుమూర్తి, కొన్నూరు గ్రామాలకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి,కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, గోపి స్వామి, లక్ష్మి నారాయణ, సత్యనారాయణ, రమేష్, దుపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ మఠం వాదిరాజ్ ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించగా... అధ్యక్షుడు డీవీ చారి ఆధ్వర్యంలో సుమారు 50 మందిపైగా బాలింతలు, గర్భిణీ స్త్రీలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజేశ్ గౌడ్... తల్లిపాల విశిష్టత వివరించారు. పుట్టిన బిడ్డకు గంటలోనే ముర్రు పాలు తాగించాలని, దీంతో ఎక్కువ రోగనిరోధక శక్తి అందుతుందని తెలిపారు. చిన్న పిల్లలకు తల్లిపాలు శ్రేష్టమైనవని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్, రమేష్ రావు డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ డిస్ట్రిక్ట్ అంబాదాస్ రావు డిస్టిక్ కోఆర్డినేటర్ గవినోళ్ల జైపాల్ రెడ్డి, కర్ని స్వామి, కట్టా వెంకటేష్, మామిళ్ల పృథ్వీరాజ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



**మక్తల్ మేజర్ న్యూస్ :** సిపిఎం రాష్ట కమిటీ పిలుపులో భాగంగా కేరళ రాష్ట్రంలోని వాయినాడు బాధితులకు విరాళాలు సేకరణ కార్యక్రమం పట్టణంలో చేయడం జరిగింది. పట్టణంలోని షాపులు,ప్రభుత్వ కార్యాలయాలు తిరిగి విరాళాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు,కార్యకర్తలు విరాళాలు అధికారులు, వ్యాపారులను కోరగా మనస్ఫూర్తిగా సహకరించుటకు ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి,సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి పి ఆంజనేయులు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజు,సిపిఎం నాయకులు దేవప్ప,నయ్యూమ్ మరియు నర్సింలు, ఆంజనేయులు ఆదోని లక్ష్మణ తిమ్మప్ప, రాయప్ప,బి శివ, అశోక్ పాల్గొన్నారు.

## త్వరితగతిన ఉమ్మడి పాలమూరు నల్లగొండ జిల్లాల పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ




**వంగూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి పాలమూరు నల్గొండ జిల్లాల పెండింగ్ ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సర్వారెడ్డిపల్లి డిండి మండల పరిధిలోని వీరబోయినపల్లి సరిహద్దుల్లో పెండింగ్ డిఎల్ఐ కాల్వ టన్నెల్ నిర్మాణ పనులకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో పాటు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంత ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గానికి పెండింగ్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి కేఎల్ఐ ద్వారా 90 వేల ఎకరాలకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయనున్నట్లుగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేసి ఆదుకుంటున్నట్లు తెలిపారు. సీఎం సహకారంతో ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ డి ఎల్ ఐ కాలువ టన్నల్ ద్వారా 1.5 టిఎంసి నీటితో ఏడు రిజర్వాయర్లను నింపనున్నట్లు తెలిపారు. కిష్టరాన్ పల్లి సింగరాజు పల్లి గోకారం ఇర్విన్ ఎర్రవెల్లి గొట్టుముక్కుల శివన్న గూడెం రిజర్వాయర్లను నింపి ఈ ప్రాంత రైతుల పొలాలకు సాగునీరు అందించనున్నట్లు ఆయన తెలిపారు. రైతాంగానికి సాగునీటితో పాటు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. రైతు రుణమాఫీ తో పాటు రైతు భరోసా డబ్బులను కూడా రైతాంగానికి త్వరలోనే అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ చారకొండ మండల పరిధిలోని గోకారం చెరువు ఆయకట్టు ద్వారా గతంలో ఎనిమిది వందల ఎకరాలకు సాగునీరు అందేదని గత ప్రభుత్వ పాలనలో పట్టించుకోకపోవడంతో ధ్వంసం అయ్యిందని తిరిగి దానిని రిజర్వాయర్ గా పునరుద్ధరించి రైతాంగానికి సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ శ్రీధర్ రావు ఏజెన్సీ కాంట్రాక్టర్ జయపాల్ రెడ్డి శివారెడ్డి గోపాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవేందర్ రావు పండిత్ రావు పాండురంగారెడ్డి రంగారావు సురేందర్ రెడ్డి కడారి వెంకటయ్య సూర్య నాయక్ నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రైతు నాయకులను సన్మానించిన భారతీయ కిసాన్ సంఘ్



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బుధవారం చేనేత దినోత్సవం సందర్భంగా రైతు నాయకులు చేనేతక నాయకులకు సన్మానించడం జరిగినది. ప్రపంచానికి రైతు ఆహారానందిస్తే చేనేత కార్మికుడు వస్త్రాలు అందించడం జరిగింది. దేశానికి మానవులకు ఎంత ప్రాధాన్యత ఈ రంగాలకు ఉన్నరో వారిని గౌరవించడం కూడా మన విధి అందుకు నారాయణపేట చేనేత కుటుంబానికి చెందిన పట్టణవాసి అయిన వెంకటేష్ కమలాపూర్ కిసాన్ సంఘ్ పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప శాలువతో సన్మానించడం జరిగింది. ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ మిఠాయి తినిపించడం జరిగింది. ఈ ప్రాంతం చేనేత రంగానికి ప్రముఖంగా ఆధారపడి ఉన్నది అందుకు గుర్తింపుగా చేనేతలకు గౌరవించడం అదేవిధంగా ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా చేనేత కార్మికుల కొరకు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆ కుటుంబాలని ఆదుకునాలని అదేవిధంగా చాలా ఏళ్ల నుండి ఈ ప్రాంతంలో కాటన్ చీరలకు పట్టు చీరలకు ప్రఖ్యాత గాంచిన నారాయణపేటకు కోటకొండ పేరపళ్ళ జాజాపూర్ అమరచింత ధన్వాడ గుర్మిట్కల్ చేనేత రంగం ఎన్నో సంవత్సరాల నుండి శ్రమించిన సందర్భంగా గత 60 సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో చాలామంది కార్మికులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి ఆ ప్రాంతంలో చేనేత రంగంకు ప్రాధాన్యత ఇస్తున్నారు కాబట్టి ఈ ప్రాంతానికి స్థానిక రాజకీయ నాయకులు టెక్స్టైల్ పార్కు ఏర్పాటు చేయాలని ఎన్నో మార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడం జరిగిందని. ఇట్టి సమావేశంలో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకోబా అనంత్ రెడ్డి ప్రభువు మిస్కిన్ రాఘవేంద్ర మల్లేష్ కలప్ప చారి మహదేవ్ సత్యనారాయణ హనుమంతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన బీపీ మండల్ జయంతి కార్యక్రమం



**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్:** దేశంలో బీసీల రిజర్వేషన్లకు మూల పురుషుడు బీపీ మండల్ జయంతి కార్యక్రమంలో మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయం రఘువీర్ యాదవ్ బుధవారం రోజు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సిటిజన్ క్లబ్ లో కమిషన్ అధ్యక్షుడు విహార్ మాజీ ముఖ్యమంత్రి దేశంలో బీసీలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో రాజకీయాలలో రిజర్వేషన్లకు మూలపురుషుడైన పి బిపి మండల్ బిందేశ్వర ప్రసాద్ మండల్ యొక్క జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా కేంద్ర ప్రభుత్వ మాజీ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు సత్య యాదవ్ గొపాలస్వామి గుడి కమిటీ అధ్యక్షుడు కాంట్రాక్టర్ బాలప్ప యాదవ్, మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్ టిడిపి పట్టణ అధ్యక్షుడు బాలగోపాల్ యాదవ్ మహాసభ జిల్లా కార్యవర్గ సభ్యుడు శాసనల బాలప్ప యాదవ్ వై రామప్ప యాదవ్ నాయకులు ఊసన్న యాదవ్ గుని అశోక్ యాదవ్, ఉద్యోగ సంఘాల నాయకుడు వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులపై కేసు నమోదు చేయాలి



**పాలమూరు మేజర్ న్యూస్ :** జనగామలో మంగళవారం న్యాయవాదులు అమృతరావ్, కవితలపై దాడి చేసిన జనగామ సీఐ మరియు పోలీసులపై కేసు నమోదు చేయాలని న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. న్యాయవాదులపై పోలీసుల దాడిని నిరసిస్తూ బుధవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి జిల్లా కోర్టు ఎదురుగా నిరసన తెలిపారు ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దంపతుల హత్యతో మొదలు పెడితే అమృతం కవిత దంపతుల వరకు పోలీసు యొక్క ప్రవర్తన తీరు ఇబ్బందికరంగా ఉందన్నారు. ప్రతినిత్యం ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్నటువంటి న్యాయవాదులపై పోలీసులు ప్రవర్తించిన తీరు అత్యంత హేయమన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమల్లోకి రావాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర న్యాయవాదుల మండలి సభ్యుడు జయకుమార్, న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి రామ్నాథ్ గౌడ్,జాకీర్, ఉమామహేశ్వరి, గోపాల్,వెంకటరామ్శర్మ కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్ శివకుమార్ వినోద్ మీడియా సెల్ ఇంచార్జ్ కృష్ణ పాల్గొన్నారు.

## అవినీతి అధికారులకు మళ్ళీ పోస్టింగ్ ఇవ్వొద్దు..!!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అవినీతి మరకలంటి వెళ్లిపోయిన అవినీతి అధికారులకు తిరిగి పోస్టింగ్ ఇవ్వొద్దని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి,మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది జి.రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలను కోరారు. పాలమూరు జిల్లాలో జిల్లా స్థాయి కార్యాలయాలలో గత ప్రభుత్వాలలో అవినీతిని అందలమెక్కిస్తే అనేక పొరపాట్లు చేసిన అధికారులను దొడ్డిదారి వెంబడి మళ్లీ వారి వారి స్థానాలకు తీసుకొచ్చే ప్రయత్నాలు మొదలయ్యాయనీ అన్నారు.ఈ క్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ వేణుగోపాల్ పై ఆయన చేసిన అవకతవకలు అనేకమని పేర్కొన్నారు.అలాగే ఔట్సోర్సింగ్ పేరిట తగు క్వాలిఫికేషన్ లేకుండానే సర్వేయర్ గా అనేక మండలాలలో భారతమాల పనులలో అవకతవకలకు పాల్పడి సస్పెన్షన్కు గురైన సర్వేయర్ అవుటి మల్లేశం ను దొడ్డి దారిన ఎన్నికల అవసరాలు ఉన్నాయన్న కారణాన పనులు చేయించుకున్న అధికారులు మళ్లీ ఆయనను సర్వేయర్ పీఠంపై కూర్చోబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారననీ తెలిపారు. ఇలాంటి పనులు మొదలైతే బాధితుల తరఫున మరోసారి పెద్ద ఎత్తున ప్రజా ఆందోళన చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. మునిసిపాలిటీలో గాని, సబ రిజిస్టర్ ఆఫీస్ లో కానీ, ఆర్టీవో ఆఫీసుల్లో తహశీల్దార్ కార్యాలయాల్లో అవినీతి కాంట్రాక్టు ఉద్యోగులను తప్పించిన వారిని మరోసారి దొడ్డిదారిన ఆయా స్థానాల్లో పెట్టుకునే ప్రయత్నాలను స్థానిక ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని వారిని నియమించకుండా చూడాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి..



**మరికల్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చినటువంటి అవాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు పి రామాంజనేయులు డిమాండ్ చేశారు అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇచ్చిన తర్వాతే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రైతు రుణమాఫీ చేయాలని వ్యవసాయ కార్మికులకు 12,000 రూపాయలు స్కాలర్ ఫీజులు ఫీజు రీయింబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి ధరణి సమస్యను పరిష్కరించాలని అన్నారు డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 8 తేది చలో కలెక్టరేట్ కార్యక్రమంలో మరికల్ మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకుల అబ్దుల్లా, జెసిపి డ్రైవర్ వర్కర్స్ యూనియన్ మండల సెక్రెటరీ రామ్మోహన్,రాజు,గొల్లగోపి, ఆనంద్ తదితరులు పాల్గొన్నరు.

# మొక్కలు నాటి సంరక్షించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మొక్కలు నాటి వాటి సంరక్షించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. బుధవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గోపాలపేట పోలీస్ స్టేషన్ సమీపంలోని కూడలిలో కలెక్టర్ మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల నాటి వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థలు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు రోడ్డుకు ఇరువైపులా పెద్ద చెట్లు నాటాలని చెప్పారు వర్షాకాలంలో దోమలు వ్యాప్తి కాకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్ వైద్య అధికారి సాయినాథ్ రెడ్డి ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ ఏపీఓ నరేందర్ తదితరులున్నారు

## న్యాయవాదుపై పోలీసుల దాడి పట్ల నిరసన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** జనగామ కోర్టు లో పనిచేస్తున్న జి, అమృతరావ్, జి, కవిత రావు న్యాయవాద దంపతులపై పోలీసులు దాడి చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం కల్వకుర్తి కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే, వెంకటరమణ పోలీస్ చర్యను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రతిరోజు ఎక్కడో ఒక దగ్గర విధుల్లో ఉన్న న్యాయవాదులపై భౌతిక దాడులు చేయడం పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారి పట్ల ప్రభుత్వం ఉదాసీనయంగా వ్యవహరించడం వల్ల న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందన్నారు, న్యాయవాదుల రక్షణకు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా న్యాయవాదులు డిమాండ్ చేశారు. కోర్టు విధులు బహిష్కరించిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే, వెంకటరమణ న్యాయవాదులు కే, వెంకటరెడ్డి, లక్ష్మినారాయణ, ఏ, వెంకటేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జమీల్, వెంకటేష, నాగరాజు, రామ్ గోపాల్, శివకుమార్, బి, మల్లేష్, శ్రీకాంత్, శ్రీను, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

## నూతన డీఐఈవోగా బాధ్యతలు చేపట్టిన అంజయ్య




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేయుచున్న అంజయ్య ను జిల్లా నూతన డీఐఈవోగా నియమిస్తూ ఇంటర్ విద్య డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత వరకు డీఐఈవోగా ఉన్న రాధ ప్రభుత్వ జూనియర్ కళాశాల జడ్చర్ల (గర్ల్స్ )కు బదిలీ అయ్యారు. అంజయ్య డీఐఈవోగా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది డీఐఈవోకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నరేష్ , సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ ఆనందం, టైపిస్ట్ శివకుమార్, రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ సమీ, బాలరాజు లు పాల్గొన్నారు.

# ప్రజా కార్యక్రమాలలో ప్రతి అధికారి తప్పనిసరిగా పాల్గొనాలి

**- స్వచ్ఛతనం పచ్చదనం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి.**

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి**





**బిజినపల్లి మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందాలంటే అధికారులు నాయకులు ప్రజలు భాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి గారు అన్నారు బుధవారం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావాలంటే అధికారులు నాయకులు ప్రజలలో నిత్యం పనిచేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేసుకుంటూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. అధికారులు నాయకులు ప్రజల వద్దకు వెళ్లి కార్యక్రమాలు నిర్వహించే విధంగా ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఈ కార్యక్రమం ఐదు రోజులే కాకుండా నిరంతరం కొనసాగించాలని కోరారు. అన్ని గ్రామాలలో ప్రత్యేకంగా నిర్వహించి పారిశుద్ధ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించేందుకు చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని కోరారు ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛందంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని ఆ దిశగా అధికారులు గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు అంతకుముందు ఎంపీడీవో ఆవరణలో మొక్కలు నాటారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి మాజీ సర్పంచ్ అవంతి ఉపసర్పంచ్ నాగేష్ రెడ్డి బిజినపల్లి మాజీ సర్పంచ్ తిరుపతయ్య నాగేష్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ వెంకటస్వామి గుడ్ల నర్వ మాజీ సర్పంచ్ దేవరకొండ రామచందర్ పాలెం రామకృష్ణ పండ్లపాష సల్కర పేట మాజీ ఎంపిటిసి అంజి మస్కూరి బంగారయ్య తిరుపతయ్య హరీష్ రెడ్డి ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- ఎంపీడీవో ఆంజనేయులు**





**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతంని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలను పాటించి విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు.బుధవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అధికారులు భోజనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం స్వచ్ఛ దానం- పచ్చదనం 3వ రోజు కార్యక్రమంలో భాగంగా మండలంలోని అప్పాయిపల్లి, లింగాల, ఎంసీ తండా గ్రామాలలో పాల్గొన్నారు. గ్రామాలలో మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత తదితర కార్యక్రమాలలో పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత, వన సంరక్షణ, ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శులను ఎంపీడీవో ఆంజనేయులు ఆదేశించారు. అనంతరం ఎంసి తండాలో పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్,ఏపీఓ ఇమాంఆలీ, ఈసి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల ఒక్కరోజు సమ్మెను విజయవంతం చేయండి. - జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు సమ్మెను విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు కోరారు బుధవారం మండలం పరిధిలోని పాలెం గ్రామపంచాయతీ ఈ ఓ సందీప్ ఆలేటి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిబ్బంది అందరిని పర్మనెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వమే కార్మికుల వేతనాలకు ప్రత్యేక గ్రాండ్ కేటాయించాలని పిఆర్సి లో అర్హులుగా గుర్తించాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు పై సమస్యల పరిష్కారం కోసం రేపు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజు సమ్మెను జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో విజయవంతం చేయాలని ఆయన గ్రామపంచాయతీ కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ సలహాదారులు మందడి అమరేందర్ బుద్దుల స్వామి రెడ్డి కృష్ణయ్య వెంకటయ్య కొండయ్య శ్రీశైలం బుచ్చన్న కురుమయ్య రామేశ్వరమ్మ అంజనమ్మ బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పేద బడుగు బలహీన వర్గాలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాశ్వత పథకాలను ప్రవేశపెట్టడం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడం ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడం జరుగుతుందని ఇప్పటికే అనేక గ్యారెంటీలకు బడ్జెట్లో నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దుర్వినియోగం చేయకుండా సంపూర్ణ ఆరోగ్యానికి ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీంద్ర, నిజాం,కావలి శ్రీను, పద్మమ్మ, వైస్ ఎంపీపీ నిర్మల, మండల మహిళా అధ్యక్షురాలు భార్గవి, మాజీ ఎంపీటీసీ రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456